
బాలల
జూలై 2016
భోమ్మరిల్లు
రూ. 20/-
శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి
అద్భుత సీరియల్
విచిత్ర మహల్

రాజు... కోడి..!

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్

రాజు కమలపాలెంలో ఉండే వ్యవసాయ కూలి.

అతడికి నా అన్నవాళ్ళెవరూ లేరు. అయితే ఒక చక్కని కోడిని పెంచుకుంటున్నాడు. అదంటే అతడికి ప్రాణం. దేవుడిచ్చిన మిత్రుడు అని అందరికీ చెప్పుకునేవాడు.

ఇది ఇలా ఉండగా పల్లెటూర్లో ఇలా ఎన్నాళ్ళు? ఎంచక్క పట్నమెళ్ళి మంచి ఉద్యోగం చేద్దామనుకుని పట్నంలోని తన స్నేహితుడైన మధు ఇంటికొచ్చాడు. మధు అతి తొందర్లోనే మంచి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. రాజు కోడితో సహా ఆనందంగా వుండసాగాడు.

ఒకరోజు మధు "రాజూ నాకెందుకో కోడి కూర తినాలని వుంది. ఎక్కడ వెతికినా కోడి దొరకలేదు. అంచేత నీ కోడిని

ఇవాల్టికి ఆహారంగా లాగిద్దాం. నీకు మరో కొత్త కోడిని కొనిస్తాను ఏవంటావూ?" అన్నాడు.

రాజు కుదర్దంటే కుదరదన్నాడు. దాంతో మధు కోపంతో ఊగిపోతూ రాజుని, కోడినీ ఇంట్లోంచి బయటకు గెంటేశాడు. "నా మాట వినలేదు కాబట్టి ఈ పట్నంలో దిక్కుతోచక, తిండిలేక చచ్చూరుకుంటావు" అని నోటికొచ్చినట్టు తిట్టాడు.

రాజు తన కోడిని చంకలో పెట్టుకుని దిగులుగా రోడ్డెంట వెళ్ళసాగాడు. కొంతదూరం వెళ్ళాక ఒక ధనవంతుణ్ని కొంతమంది దొంగలు అటకాయించి, డబ్బు దోచుకునే ప్రయత్నం రాజు కంటపడింది. వెళ్ళి వాళ్ళమీద కలయబడ్డాడు. కోడికూడా తన కాలి గోళ్ళతో రక్కుతూ, ముక్కుతో పొడుస్తూ వాళ్ళని తరిమింది.

ఆ ధనవంతుడు తన పేరు మాధవరావుగా చెప్పుకుని తనకు సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుని రాజు వివరాలు అడిగాడు.

రాజు జరిగినదంతా చెప్పాడు.

"దొంగలబారిన పడిన నన్ను రక్షించావు. నమ్ముకున్న కోడి కోసం నిన్ను నువ్వు కష్టాల్లోకి నెట్టుకున్నావు. నీలాంటి మంచివాడు వేరెవడూ నాకు దొరకడు. నాతోపాటు వుండి నా ఆస్తిని జాగ్రత్తగా చూసుకో, నేను నిన్ను కన్నకొడుకులా...కాదు కాదు.. మీ ఇద్దర్నీ కన్న పిల్లల్లా చూసుకుంటాను" అన్నాడు ఆనందంగా.

అలా పట్నం చేరిన రాజు, కోడిల జీవితాలు అందలమెక్కాయి.

ఆటపాట్లో, వేషభాషల్లో, సుఖదుఃఖాల్లో, అన్నిటైనందిన అల వాటిలో నీతి తప్పని ధీరులై జీవించండి. అలాంటి ఆదర్శంతో జీవితాన్ని నిర్మించుకుంటే ఇతరులు కూడా మిమ్మల్ని అనుసరిస్తారు.